# అభ్యసనాభివృద్ధి కార్యక్రమము 2021-22
# Learning Reinforcement Program

2021-22 విద్యా సంవత్సరములో 10వ తరగతి విద్యార్థుల అభ్యసనాన్ని పటిష్టం చేయడానికి, మే 2022 వార్షిక పరీక్షలలో ఉత్తీర్ణత శాతం పెరుగుదలకై పాఠ్యాంశాల బోధనతో పాటు ప్రతి రోజు ముఖ్య ప్రశ్నలపై సాధన చేయించుటకు రెండున్నర నెలల పాటు కొనసాగు అభ్యసనాభివృద్ధి కార్యక్రమము ప్రారంభించబడుచున్నది. ప్రతి రోజు పరీక్ష జరుపుట ద్వారా విద్యార్థులలో పఠనాశక్తి, పరీక్షల యందు అవగాహన పటిష్టం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందిచడం జరిగినది.

ఈ అభ్యసనాభివృది కార్యక్రమములో తే 14.02.2022 ది నుండి ప్రతిరోజు పునఃశ్చరణ తరగతులు, రోజువారీ పరీక్షలు, సమీక్షా తరగతులు, తే 22.04.2022 ది నుండి ప్రీపబ్లిక్ పరీక్షలు నిర్దేసించబడ్డాయి.

**రోజువారీ బోధనా తరగతుల నిర్వహణ :**

- అన్ని యాజమాన్యముల పాఠశాలలలోని అన్ని తరగతుల విద్యార్థులకు అన్ని విషయములలో **Director, SCERT-AP** వారు ఇచ్చిన అకడమిక్ క్యాలండరు 2021-22 ప్రామాణికంగా తే 20.04.2022 ది లోగా సిలబస్ పూర్తి చేయవలెను.
- ప్రతి రోజు10 వ తరగతి విద్యార్థులకు క్రింది పట్టికనందు చూపినట్టుగా ఉదయం 9.15 గం॥ల నుండి మధ్యాహ్నం 1.50 గం॥ల బరకు సాధారణ 5 పీరియడ్లలో సిలబస్ బోధించుట కొనసాగించవలెను.
- మధ్యాహ్నం గం॥ 1.50 ని॥ల నుండి గం॥2.35 ని॥ల వరకు క్రింది షెడ్యూలునందు ఇవ్వబడిన సిలబస్ నందు పునఃశ్చరణ/పర్యవేక్షణా పఠన తరగతి నిర్వహించవలెను.
- సాధారణ బోధనతోపాటు ప్రతి రోజు రెండు సబ్జక్టులయందు లఘు పరీక్షలను నిర్వహించాలి.
- ప్రతి పరీక్షలో సాధించిన మార్కులను బట్టి తరగతి విద్యార్థులను బాగుగా చదువగలిగిన వారు లేక సహాయం అవసరము ఉన్నవారుగా తత్ సంబంధ విషయమును బోధించు ఉపాధ్యాయులు నిర్ణయించుకొని తగు విధంగా తదుపరి భోధన కొనసాగించవలెను.

**రోజువారీ పరీక్షలు (తే 15.02.2022 ది నుండి తే 19.04.2022 ది వరకు) :**

- 10 వ తరగతి విద్యార్థుల కొరకు ప్రతి విషయమును సమ భాగాలుగా విభజించి మొత్తం 12 విడతలుగా, ప్రతిరోజు పునఃశ్చరణ తరగతులు నిర్వహిస్తూ, ప్రతి రోజు 20 మార్కులకు (వార్షిక పరీక్ష తరహా ప్రశ్నలతో) పరీక్షలు నిర్వహించబడతాయి.
- ప్రతి రోజు మధ్యాహ్నం 1.50 గం॥ నుండి 2.35 గం॥ వరకు, పునఃశ్చరణ / పర్యవేక్షణా పఠన తరగతి నిర్వహించవలెను.
- ప్రతి రోజు మధ్యాహ్నం 2.30 గం॥కు deonellore.50webs.com నుండి ప్రశ్నా పత్రమును డౌన్‌లోడ్ చేసికొని 2.35 గం॥ నుండి 3.20 గం॥ వరకు పరీక్ష నిర్వహించవలెను
- అట్లే ప్రతి రోజు సాయంత్రం 3.30 గం॥ నుండి 4.15 గం॥ వరకు, మరొక విషయమునందు పునఃశ్చరణ / పర్యవేక్షణా పఠన తరగతి నిర్వహించవలెను.
- అదే విషయమునందు మరుసటి రోజు ఉదయం 8.15 గం॥కు deonellore.50webs.comనుండి ప్రశ్నా పత్రమును డౌన్‌లోడ్ చేసికొని ఉదయం 8.30 గం॥ నుండి 9.15 గం॥ వరకు విద్యార్థులకు పరీక్ష నిర్వహించవలెను
- సమాధాన పత్రములను తరగతి ఉపాధ్యాయులే మూల్యాంకనం చేసి విద్యార్థుల స్థాయినిబట్టి వారికి తగు సూచనలు /సహాకారం అందించి వారి సామర్థ్యాల పెంపునకు కృషి చేయవలెను.
- ఒక్కొక్క విడత పరీక్షల తదుపరి ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు కలసి విద్యార్థులతో సమీక్షా సమావేశం నిర్వహించవలెను.
- ఈ మొత్తము కార్యక్రమమును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పర్యవేక్షించవలెను, COVID-19 నివారణ చర్యలను పాటిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించవలెను

జిల్లాలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సహకరించి విద్యార్థుల స్థాయిలనుమెరుగు పరచాలనీ, ఈ విద్యాసంవత్సరంలో మెరుగైన ఫలితాలు సాధించాలని ఆశిస్తున్నాను. పై కార్యక్రమమునందు ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య సంచాలకులు గారు ఇచ్చు తదుపరి ఉత్తర్వుల మేరకు తగు మార్పులు చేయబడతాయి.

జిల్లా విద్యాశాఖాధికారి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

11th Feb 2022
Sec DCEB